AU

TSERC, HYDERABAD
INWARD
30 MAR 2016
No. 492 Signature

శ్రీయుత గౌరవనీయులైన సెక్రటరీ,
**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి గారికి**
నమస్కారములు...

సందర్భం : O.P. నెం. 6 & 7 / 2016
నాకు TSSPDCL మరియు TSNPDCL పరిధిలో జరుగు బహిరంగ విచారణలో మాట్లాడడానికి 20నిమిషాల సమయం ఇవ్వగలరని కోరుచున్నాము!

విషయం : తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి 2016-17 సంవత్సరమునకు టారిఫ్ తదితర విషయాలపై అభ్యంతరాలు / సలహాలు ఆహ్వానించునది దాని గూర్చి...

1. 200 యూనిట్ల పైన L.T. ఎల్.టి. వినియోగదారులపై గతంలో కన్నా రెట్టింపు భారమవుతుంది. దాని వల్ల మధ్యతరగతి ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కావున దానిపై సహేతుకమైన నిర్ణయం తీసుకోగలరు. నగరాలలో, పట్టణాలలో కామన్ మీటర్ విద్యుత్ వినియోగంపై అత్యధిక ధర అమలుచేయబడుతుంది. ఈ వినియోగం ఏ ఒక్క వినియోగదారుని వినియోగము కాదు. ఇది సామూహికము. ఉదా : నగరపాలక సంఘాల వీధి దీపాల మాదిరిగా ఉండాలనే కోరుచున్నాము.

2. LT - III (2) నుండి LT - III (3), LT - III (4) పౌల్ట్రీ మాదిరిగా యూనిట్‌కు రూ. 3-82 పై. డైరీ, పశువుల పెంపకము; పూల సాగుకు, కుందేళ్ళ పెంపకము, బెల్లం తయారీ, చేపల, రొయ్యల పెంపకం, ఉద్యానవన నర్సరీలు (ప్రస్తుతం 5C క్యాటగిరిలో ఉన్నది). అన్నింటికి కూడా LT - III (4) కోళ్ల పెంపకానికి ఉన్న ధరనే వర్తింపజేయగలరని కోరుచున్నాము. పై అన్ని సబ్ క్యాటగిరిలను ఒకే క్యాటగిరి క్రింద మార్చగలరని కోరుచున్నాము.

3. LT (V) A మరియు B క్యాటగిరిలో ఆయకట్టు రైతు, మెట్టరైతు అను పదాలను తొలగించి బోరు / బావి ఉయోగిస్తున్న అందరు రైతులను సమానంగా చూసి అందరికీ ప్రభుత్వ రాయితీ విద్యుత్‌కు అందించగలరని కోరుచున్నాము. ఈ రాయితీ వల్ల ప్రభుత్వం ప్రతీ సంవత్సరముకు ఇచ్చే రాయితీ వ్యవసాయానిక సుమారు 3,000 కోట్లు. ఇందులో ఇరు డిస్కంలకు 3 కోట్ల ఆదాయం కూడా లేదు. 3,000 కోట్లు రాయితీ డబ్బులో 3 కోట్లు అతి చిన్న మొత్తం. దీని వలన రైతాంగానికి వేధింపులు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. దీనిని రాయితీ విద్యుత్‌లో కలిపివేయగలరని కోరుచున్నాము.

4. LT (V) లోన ఎత్తిపోతల పథకాలు 16 గం॥ల సరఫరాలో 7 గం॥లు ఉచితము, తరువాత 9 గం.లకు యూనిట్ ఒక్కింటికి రూ. 3.50 పై. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు ఉండేది. ప్రస్తుతం విభజించబడిన ఆంధ్రప్రదేశ్‌లో కూడా అట్టి టారిఫ్ ఉంది. దానిని తెలంగాణ రాష్ట్రంలో పునరుద్ధరించగలరని కోరుచున్నాం.

5. HT - III ఎయిర్‌పోర్టు, బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు చూపించారు. వీటిలో ఎయిర్‌పోర్టు క్యాటగిరి వేరుచేయాలి. బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్‌లను, ఎయిర్‌పోర్టులతో పోల్చకూడదు. ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్‌లు వారు వినియోగదారులపై రకరకాలుగా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఉదా : పార్కింగ్. ప్రతీ టికెట్‌పై

ఎయిర్‌పోర్ట్ చార్జీ, ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణీకులు సందర్శించే గదికి వెళ్లినప్పుడు చార్జి, ఆహార పదార్థాలపై (టీ, కాఫీ) అధిక ధరలు వసూలు చేస్తున్నారు. అవి కాకుండా ఇందులో స్టార్ హోటల్, దుకాణాలు ఇతర వ్యాపార కార్యకలాపాలు చేసే వివిధ రకాలైన కంపెనీల వద్ద అద్దె రూపేణా వసూలు చేసుకుంటున్నారు. గత సం॥ కమీషన్ వారు చివరి వాస్తవ వినియోగాన్ని లెక్కించి అది ఏ క్యాటగిరి క్రిందకు వస్తుందో, అదే క్యాటగిరిని అమలు చేయండి. దానికి సంబంధించి (GMR) రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో వాస్తవ వినియోగాన్ని గుర్తించినది ఎంత వారికి సంబంధించి క్యాటగిరి మార్పులు జరిగి దానికి సంబంధించిన బిల్లులు ఎంత ఏ క్యాటగిరిలో ఎంత వసూలు చేసారో వివరాలు డిస్కంల ద్వారా తెలియపరచు గోరుచున్నాము. ఎయిర్‌పోర్టును విడిగా చూపించి 8 రూ.లుగా ఒక యూనిట్ ధరను నిర్ణయించి రైల్ / బస్ స్టేషన్ 6 రూ.లు యూనిట్‌గా నిర్ణయించి ఎయిర్‌పోర్టు పరిధిలో ఉండే అన్ని ఇతర వ్యాపారాలలో వాటికి అనుగుణంగా క్యాటగిరిలోకి మార్చి అమలు చేసి డిస్కంల ఆదాయం పెంచే విధంగా తగు చర్యలు గైకొనాలని కోరుతున్నాం.

6. 4 of 2013 రెగ్యులరైజేషన్ ప్రకారంగా DTR ను డిస్కం వారు తమ స్వంత ఖర్చుతో ఏర్పాటు చేయాలి. డెవలప్‌మెంట్ చార్జీలు మాత్రమే వినియోగదారుని నుండి వసూలు చేసుకోవాలి. ఇది సరిగా అమలు చేయడం లేదు. దానిని అమలు చేస్తూ, దీని గురించి వినియోగదారులందరికీ అర్థం అయ్యే విధంగా ప్రచారం చేయాలి.

7. ఎల్.ఇ.డి. బల్బులు ఎన్ని పంచారు. దానికి డిస్కం వారిగా ఖర్చు ఎంత అయింది, అట్టి డబ్బును ఎవరు (రాష్ట్ర; కేంద్రం) ఏ సంస్థ ఇచ్చింది వివరాలు తెలియజేయగలరు. ఏ మండలంలో ఎన్ని బల్బులు పంచారో ఏ జిల్లాలో అట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారి పేరు, హోదా తెలియజేయగలరు. వినియోగదారుని నుండి దీని గురించి ఏమైనా డబ్బు కలెక్షన్ చేస్తే దాని వివరాలు తెలియజేయగలరు.

8. మీ పంపిణీ సంస్థలో కొంతమంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారు. వారికిచ్చే మొత్తం వేతనం రూపాయలలో ఎంత, ఎ.ఎల్.ఎమ్ నుండి సెక్షన్ ఆఫీసర్ కింది స్థాయి అదే స్థాయిలో అకౌంట్స్ విభాగపు ఉద్యోగులు ఎందరు వారికి చెల్లించే మొత్తం వేతనం ఇతర సౌకర్యాలతో ఖర్చు అయ్యేది ఎంతో తెలపగలరు. ఎ.ఇ., ఎ.డి., డి.ఇ., అదే స్థాయి అకౌంట్స్ సిబ్బంది ఎందరు, వారికిచ్చే జీతభత్యాలు, ఇతర సౌకర్యాలకు ఎంత డిస్కం వారు చెల్లిస్తున్నారు తెలుపగలరు. అలాగే ఎస్.ఇ., సి.జి.ఎమ్. మరియు ఆ స్థాయిలో పనిచేసే అకౌంట్స్ ఉద్యోగస్తులు ఎంత మంది వారికిచ్చే జీతభత్యాలు, కారు కిరాయి ఎంతో తెలుపగలరు. పంపిణీ ంస్థలలో వేతనాలు పెంచే అధికారం చట్ట ప్రకారంగా ఎవరికి ఉందో దాని వివరాలు తెలుపగలరు.

9. దుర్ఘటనలు : విద్యుత్ షాక్ వల్ల జరిగిన దుర్మరణాలన్నింటికీ 13-08-2013న గౌరవ ఎ.పి.ఇ.ఆర్.సి. వారు ప్రకటించిన 2 లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణ సహాయం చెల్లించవలయును. 01-01-2016 నుండి గౌరవ టి.ఎస్.ఇ.ఆర్.సి. వారు ప్రకటించిన 4 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలి. ఆన్‌లైన్ విధానంలో అప్లికేషన్ ఎలా పెట్టుకోవాలో కూడా వివరంగా వ్రాతపూర్వకంగా ప్రచారం చేయాలి.

10. టవర్ లైన్లను అన్ని రకాల హెచ్.టి. విద్యుత్ లైన క్రింద (టవర్ లైన్‌లు) ఏకమొత్తం నష్టపరిహారం చెల్లించి ప్రతి సంవత్సరము (లీజు) కౌలు కూడా ఇవ్వాలి. నోటీసు ఇవ్వకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా ఎవరి వ్యవసాయం భూమిలో కూడా లైన్‌లు నిర్వహించరాదు.

11. విద్యుత్ పొదుపు గురించి సమాజంలో చర్చ జరుగుతుంది. అన్ని ఎ.సి.లను 26 పాయింట్ల కన్నా తక్కువ పాయింట్లు వాడకుండా ప్రభుత్వం ద్వారా లేదా డిస్కంల ద్వారానన్న నియంత్రించి విద్యుత్ పొదుపు దోహదం చేయవలసిందిగా కోరుచున్నాము.

12. వ్యవసాయ వినియోగదారులు కొత్త కనెక్షన్ కోరుకుంటున్నప్పుడు వినియోగదారుడు ఏమి చేయాలి డిస్కం వారు ఏ సౌకర్యం చేయాలి, సరఫరా నిలిచిపోయినప్పుడు (D.T.R.) వినియోగదారని బాధ్యత డిస్కం బాధ్యత తెలియజేయగలరు. వినియోగదారుల హక్కుల గురించి చైతన్య సదస్సులు ఏర్పాటు చేయగలరు. టోల్ ఫ్రీ నెం. ను విస్తృతంగా ప్రచారం చేయగలరు. టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేసిన వెంటనే వివరాలు తెలుసుకుని కంప్లయింట్ నెంబర్ ఇచ్చి అది పరిష్కారం అయిన వెంటనే వినియోగదారునికి టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫోన్ చేసి సంతృప్తి చెందాడా లేదా? అని తెలుసుకోవాలి. పరిష్కారం ఎస్.వో.పి. ప్రకారంగా అయినదా లేదా అని చూపి ఎస్.వో.పి. ప్రకారం జరగకుంటే తగిన నష్టపరిహారం చెల్లించాలి.

13. ARR ముద్రణ తెలుగులో ఇవ్వాలి. టేబుల్ కనిపించే విధంగా ప్రింట్ ఇవ్వాలి.

14. ఎస్టిమేట్ కాఫీ (ధరలతో యుక్తంగా) వినియోగదారునికి కాఫీ ఇవ్వాలి. మెటీరియల్ వాడిని దానికి కూడా వినియోగదారునికి ఫోన్ మెసెజ్ ద్వారా మరియు పేపర్ ద్వారా కూడా వినియోగదారునికి తెలియజేయాలి. పని జరిగిన తరువాత సంతృప్తి పొందినట్లుగా అన్ని నియమాలకు అనుగుణంగా పని జరిగిందని వినియోగదారుని నుండి ధృవీకరణ పత్రము తీసుకుని అట్టి సేవా ఫైలును మూసి వేయాలి.

15. హైదరాబాద్ సౌత్ సర్కిల్ లో మొత్తం విద్యుత్ వినియోగం ఎంత వినియోగానికి బిల్లులు వసూలు చేయడం జరుగుతుంది. ఎంత నష్టం తెలియజేయగలరు.

Anantha Reddy
Indian Nursery Association
Telangana Chapter Association
President
Hyd.

[signature]